


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 30 జులై 2025 పేజీలు 8


దసరా ఉత్సవాల విజయవంతానికి

# ప్రణాళికలు రూపొందిస్తున్నాం




- ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయం కీలకం
- సామాన్య భక్తుల సంతృప్తికే తొలి ప్రాధాన్యత
- సాంకేతికత, ఏఐ టూల్స్ వినియోగానికి సన్నద్ధం
- భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు


వివరాలు 2లో





Copy Right Reserved


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను

# ఘనంగా నిర్వహిద్దాం

సమన్వయ శాఖల అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయండి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ


వివరాలు 2లో




గంజాయి విక్రయాలు, రవాణాపై

# ఉక్కుపాదం

- గంజాయి రహిత జిల్లాగా కృష్ణాజిల్లాను మార్చడంలో కృష్ణా పోలీస్ విశిష్ట కృషి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం విశిష్ట కృషి చేస్తుంది. జిల్లాలో ఎక్కడ గంజాయి ఆనవాళ్లు లేకుండా జల్లెడ పడుతున్నారు. మంగళవారం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 6.225 కిలోల గంజాయిని సీజ్ చేసి 10 మంది వ్యక్తులను 6 గురు మేజర్లు, 4 గురు మైనర్లు అదుపులోనికి తీసుకోవడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి మంగళవారం చిలకలపూడి పోలీస్పిషన్లో ఇన్స్పెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించి కేసు పూర్వాపరాలను వివరించారు.బందరు డిఎస్పీ సిహెచ్ రాజా ఆధ్వర్యంలో, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ పర్యవేక్షణలో మచిలీపట్నంలో గంజాయి




మిగతా 2లో


కృష్ణా రిటైనింగ్ వాల్ లోపల ఉన్న ఇళ్లకు

# పట్టాలిస్తాం



16వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

జీవనోపాధి నిమిత్తం రూ.45 వేలు విలువ చేసే ఆర్థిక సహాయాలను తన సొంత నిధులతో అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** కృష్ణానది రిటైనింగ్ వాల్ లోపల ఉన్న ప్రతి ఒక్క ఇంటికి తమ ప్రభుత్వం ఇళ్ళ పట్టాలు ఇచ్చేలా తన వంతు కృషి చేస్తానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్ భూపేష్ గుప్తానగర్ ఏరియాలో 211వ నెంబర్ పోలింగ్ బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది కూటమి ప్రభుత్వ హాయంలో అమలు చేసిన


2లో

# 'మనం వయస్సు పెరుగుతున్నప్పుడు మౌఖిక ఆరోగ్యాన్ని నిర్వహించడం'

**డా. సోనియా దత్త, ఎమ్.డి.ఎస్, పి.హెచ్.డి**
**ప్రజా ఆరోగ్య దంత వైద్య విభాగంలో ప్రొఫెసర్**

**విజయవాడ, జూలై 29, మేజర్ న్యూస్ :** పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీలో పీహెచ్‌డీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా ప్రకారం, జీవితంలోని ప్రతి దశలోనూ మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం, కానీ మనం వయసు పెరిగే కొద్దీ మన అవసరాలు మారవచ్చు. వృద్ధులు ప్రత్యేక శ్రద్ధ, సంరక్షణ అవసరమయ్యే ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కోవచ్చు. ఈ సవాళ్లు నోటి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మొత్తం శ్రేయస్సును కూడా ప్రభావితం చేస్తాయి.

**వృద్ధులలో సాధారణ నోటి ఆరోగ్య సమస్యలు**

మనం వయసు పెరిగే కొద్దీ, మన చిగుళ్ళు తగ్గిపోయి, దంతాల వేర్లు బయటపడి, సున్నితత్వాన్ని పెంచుతాయి. మందులు లేదా వైద్య పరిస్థితుల కారణంగా వృద్ధులలో తరచుగా కనిపించే నోరు పొడిబారడం, దంత క్షయం, చిగుళ్ల వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. కొన్ని మందులు రుచిలో మార్పు లేదా నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం వంటి నోటి ఆరోగ్య సమస్యలకు కూడా దోహదం చేస్తాయి. సంవత్సరాల తరబడి అరిగిపోవడం వల్ల బలహీనమైన ఎనామిల్ దంతాలు క్షయానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దంతాలు ధరిస్తే, నోటి ఆరోగ్య సమస్యలను




నివారించడానికి సరైన సంరక్షణ, నిర్వహణ అవసరం. మనం వయసు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా దంత పరీక్షలు మరింత ముఖ్యమైనవి అవుతాయి.

**దంతాలు, చిగుళ్ళు వృద్ధాప్యం కావడానికి ఆయుర్వేద ప్రయోజనం:**

డాబర్ రెడ్ పేస్ట్ వయసు పెరిగే కొద్దీ నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజమైన, సహాయక విధానాన్ని అందిస్తుంది. లవంగం, వేప వంటి పదార్థాలతో సమృద్ధిగా ఉన్న దాని ఆయుర్వేద సూత్రీకరణ బహుళ ప్రయోజనాలను అందిస్తుంది. లవంగం యొక్క శోథ నిరోధక లక్షణాలు సున్నితమైన చిగుళ్ళను ఉపశమనం చేస్తాయి. వేప యొక్క యాంటీ బాక్టీరియల్ చర్య చిగుళ్ళ వ్యాధి, దంత క్షయానికి దోహదపడే బ్యాక్టీరియాను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. డాబర్ రెడ్ పేస్ట్‌లో కలిపిన ఈ సహజ పదార్థాలు వృద్ధులలో మొత్తం నోటి ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. ఐడిఏ సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఈ వయస్సు వారికి దాని అనుకూలతను మరింత బలోపేతం చేస్తుంది. ఈ సహజ పదార్థాలు వృద్ధాప్యంతో సంబంధం ఉన్న కొన్ని సాధారణ నోటి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి.

**ఆరోగ్యకరమైన దంతాలతో వృద్ధాప్యానికి చిట్కాలు**

వృద్ధాప్యంలో నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ముందస్తు విధానం అవసరం. డాబర్ రెడ్ పేస్ట్ వంటి విశ్వసనీయమైన, పరీక్షించబడిన ఉత్పత్తితో రోజుకు రెండుసార్లు క్రమం తప్పకుండా బ్రష్ చేయడం వల్ల ప్లేక్, బ్యాక్టీరియాను తొలగించడం చాలా ముఖ్యం. మృదువైన ముళ్ళతో కూడిన టూత్ బ్రష్‌ను ఉపయోగించడం సున్నితమైన చిగుళ్ళపై సున్నితంగా ఉంటుంది. ప్రతిరోజూ ఫ్లాసింగ్ చేయడం వల్ల దంతాల మధ్య నుండి ప్లేక్ తొలగించబడుతుంది. నోరు పొడిబారడాన్ని ఎదుర్కోవడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా అవసరం. ఏదైనా నోటి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం, చికిత్స చేయడం కోసం క్రమం తప్పకుండా దంత పరీక్షలు చాలా ముఖ్యమైనవి. ఈ ప్రొఫెషనల్ సందర్శనలు దంతవైద్యులు నోటి ఆరోగ్యంలో ఏవైనా మార్పులను పర్యవేక్షించడానికి, వ్యక్తిగతీకరించిన సలహాలను అందించడానికి కూడా అనుమతిస్తాయి. దంతాలు ధరించినట్లైతే, వాటిని ప్రతిరోజూ శుభ్రం చేసి సరైన ఫిట్ కోసం తనిఖీ చేయాలి. నోటి చికాకు, ఇన్ఫెక్షన్లను నివారించడానికి సరైన దంతాల సంరక్షణ అవసరం.

# గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తాం

**ఎమ్మెల్యే కుమార్ రాజా**



**పమిడిముక్కల జులై 29 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమంతపురం, ఐనంపూడి గ్రామాలలో మంగళవారం సాయంత్రం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి గత ఏడాదికాలంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే అందించిన సంక్షేమ పథకాలను గూర్చి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాలలో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానని, ఎటువంటి సమస్యలు ఉన్నా ముందుగా స్థానిక నాయకుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరింప చేసుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే రానున్నకాలంలో గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని అందుకనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. తనను గెలిపించిన ప్రజల అవసరాలు తీర్చేందుకు తాను పనిచేస్తానని, అందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. రానున్న కాలంలో గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడడమే తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు లింగమనేని బాబురావు లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా నాగపంచమి పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో శ్రావణమాసం నాగపంచమి పూజలు మంగళవారం వైభవంగా జరిగాయి నాగపంచమినేడు శ్రావణ మాస నాగపంచమి.

**నాగపంచమి - ఒక పుణ్యగాథ**

పురాతన కాలంలో, సూర్యవంశానికి చెందిన ఒక రాజు, శతానీకుడు, రాజ్యపాలన చేస్తూ ఉండేవాడు. ఆయనకు ఒక కుమార్తె ఉండేది, ఆమె పేరు లీలావతి. లీలావతికి వివాహ వయస్సు రాగానే, ఆమెకు ఒక స్వయంవరం ఏర్పాటు చేశారు. ఆ స్వయంవరంలో ఆమె ఒక యువరాజుని ఎంచుకుంది, కానీ ఆ యువరాజుకి గ్రహదోషం వల్ల, పెళ్లి జరిగిన మరుసటి రోజునే పాముకాటుతో మరణించే ప్రమాదం ఉందని జ్యోతిష్కులు చెప్పారు. లీలావతి ఈ విషయం తెలిసి చాలా విచారించింది. తన భర్తను కాపాడుకోవడానికి ఏదైనా మార్గం ఉందా అని అన్వేషించింది. ఆమె తన పురోహితుడిని సంప్రదించగా, పురోహితుడు ఆమెకు శ్రావణ మాసం శుక్ల పక్ష పంచమి తిథి నాడు నాగపంచమి వ్రతం ఆచరించమని సూచించాడు. ఈ వ్రతం ఆచరించడం వల్ల నాగుల అనుగ్రహం లభించి, పాము కాటు భయం తొలగిపోతుందని వివరించాడు.

పురోహితుడి సలహా మేరకు, లీలావతి భక్తి శ్రద్ధలతో నాగపంచమి వ్రతాన్ని ఆచరించింది. ఆ రోజు ఉదయాన్నే తల స్నానం చేసి, శుభ్రమైన వస్త్రాలు ధరించి, నాగదేవతల ప్రతిమను లేదా పుట్టను పూజించింది. పాలు, తేనె, పసుపు, కుంకుమ, పువ్వులు, గంధం వంటి వాటితో నాగదేవతలను అర్చించింది. నాగస్తోత్రాలను పఠించి, వారికి నైవేద్యంగా పాలు, లావాలు (వేచిన ధాన్యాలు) సమర్పించింది. ఆ రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం కథ విని, దీపం వెలిగించి, ఆ తర్వాత భోజనం చేసింది.నాగపంచమి రోజున లీలావతి చూపిన భక్తికి నాగదేవతలు ప్రసన్నులయ్యారు. ఆమె భర్తకు ఏర్పడిన పాముకాటు దోషాన్ని తొలగించారు. పెళ్లి జరిగిన మరుసటి రోజున ఒక పాము వారి ఇంటికి వచ్చినప్పటికీ, అది లీలావతి భర్తను కాటు వేయకుండా వెళ్లిపోయింది. ఈ సంఘటనతో లీలావతికి నాగదేవతల మీద మరింత నమ్మకం కలిగింది.ఈ కథ ద్వారా, నాగపంచమి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడం వల్ల పాము కాటు భయం తొలగిపోతుందని, సకల శుభాలు కలుగుతాయని నమ్ముతారు. అప్పటి నుండి, ప్రజలు తమ కుటుంబాలకు రక్షణగా, శుభాలు కలగాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నాగపంచమి వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా వస్తుంది.

## వి ఫైనాన్స్ ఆవిష్కరణ




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అగ్రగామి టెలికం సంస్థ వి (వొడాఫోన్ ఐడియా) కొత్తగా వి ఫైనాన్స్ పేరిట ఒక సమగ్రమైన ప్లాట్‌ఫాంను తమ వి యాప్‌లో ఆవిష్కరించింది. రుణాలు, ఫిక్సిడ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డుల్లాంటి వాటిని కస్టమర్లకు సులభతరంగా అందుబాటులో ఉంచేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఇప్పటికే యుటిలిటీ చెల్లింపులు, సినిమాలు, టీవీ షోలు, గేమింగ్, ఈ–కామర్స్, క్విక్ కామర్స్‌లో షాపింగ్ డిస్కౌంట్లతో పాటు మరెన్నో సర్వీసులు అందిస్తున్న వి యాప్‌లో ఇది సరికొత్తగా జోడించబడిన మరో ఉపయోగకరమైన, సమర్ధవంతమైన ఫీచరుగా ఉంటుంది. వివిధ లైఫ్‌స్టయిల్ అవసరాలన్నింటికీ వన్ స్టాప్ సొల్యూషన్‌గా వి యాప్‌ను తీర్చిదిద్దాలన్న లక్ష్యం ఆధారంగా, కస్టమర్లకు వ్యక్తిగత రుణాలు, ఫిక్సిడ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులవ్యాప్తంగా సమగ్రమైన పర్సనల్ ఫైనాన్స్ సొల్యూషన్స్ అందించే దిశగా, విశ్వసనీయమైన ఆర్థిక సంస్థలతో భాగస్వామ్యం ద్వారా వి ఫైనాన్స్ ఆవిష్కరించబడింది.

## ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి



**తోట్లవల్లూరు జులై 29 మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు కళాశాలకు వెళ్లి చదువుకోవాలని మందలించడంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కనకవల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సిహెచ్. అవినాష్ అందించిన వివరాల ప్రకారం కనకవల్లి గ్రామానికి చెందిన మరీదు కనక చింతయ్య కుమారుడు మనోహర్(17) ఉయ్యూరులోని నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గత కొద్దిరోజులుగా అతడు కళాశాలకు వెళ్లకుండా బయట తిరుగుతూ ఉండటంతో ఈనెల 16వ తేదీన అతని తల్లిదండ్రులు కళాశాలకు వెళ్లి చదువుకోవాలని మందలించారు. దీంతో తల్లిదండ్రులపై కోపంతో వారిని బెదిరించే ఆలోచనతో ఇంట్లో ఉన్న కలుపు మందును రాత్రి సమయంలో సేవించాడు. ఇది గుర్తించిన కుటుంబ సభ్యులు అతడిని ఉయ్యూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఎటువంటి ఫలితం కనిపించకపోవడంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సచివాలయ సహాయకులు పింఛన్ దారుల ఇళ్లను ముందుగానే గుర్తించండి: ఎంపీడీవో విమాదేవి





**పెదపారుపూడి జులై 29 మేజర్ న్యూస్ :** బదిలీపై నూతనంగా మండలానికి వచ్చిన సచివాలయ సహాయకులు ఆగస్టు 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయవలసి ఉన్నందున మ్యాపింగ్ చేసిన ఇళ్లను ముందుగానే సందర్శించాల్సిందిగా ఎంపీడీవో జె.విమాదేవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులతో ఆమె సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజులు ముందుగానే సచివాలయ ఉద్యోగులు వారికి మ్యాచింగ్ చేసిన ఇళ్లను సందర్శించి పింఛన్ దారులను పరిచయం చేసుకో వాలని సూచించారు. ఆగస్టు1వ తేదీ ఉదయం 6.30 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఖచ్చితంగా ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలో ఖాళీగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ల స్థానంలో నియమించబడిన ఇంచార్జిలకు శిక్షణ ఇచ్చారు. చినపారుపూడి గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ విజయ్ ట్రైనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్, టైపిస్ట్ ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సహాయకులు పాల్గొన్నారు.

# గంజాయి ఇతర మత్తు పదర్థాలకు దూరంగా ఉండండి









## మహిళా పోలీస్ స్టేషన్ ఏ.సి.పి. టి.డి.ప్రసాద్

## జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలనీ లో పర్యటించిన మహిళా పోలీస్ స్టేషన్ ఏ.సి.పి., ఇతర పోలీస్ అధికారులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డి.సి.పి. కె.జి.వి.సరిత పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ ఎ.సి.పి. టి.డి.ప్రసాద్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్న కొండలరావు, మహిళా పి.ఎస్. ఇన్స్పెక్టర్ వాసవి, ఈగల్ టీం వారి వారి సిబ్బందితో కలిసి కొత్త పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలని లో పర్యటించారు.ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలతో ఎ.సి.పి. టి.డి.ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదర్ధాల వినియోగం వలన కలిగే అనర్ధాల గురించి, సైబర్ నేరాల గురించి, మహిళలకు శక్తి యాప్ వలన ఉపయోగాల గురించి తెలియ జేసి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మత్తు పదార్ధాల అక్రమ రావణా చేసినా, విక్రయించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవ డం జరుగుతుంది. అటువంటి వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్చరిస్తూ వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ది.28.07.2025 తేదీన ఇంటర్ సెప్టర్, యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 135 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వారిలో 75 మంది అనుమానిత వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా తనిఖీ చేయగా ఇద్దరు అనుమానితులను గుర్తించి వారి సంబంధిత పోలీసు స్టేషన్ లలో తదుపరి చర్య నిమిత్తం అప్పగించారు. ఓపెన్ ప్రదేశాలలో మధ్యం సేవించిన 36 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించారు. అనుమానిత 10 పాన్ షాప్స్/బడ్డీ కోట్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.





## స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

**మొవ్వ మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ మండల పరిధిలోని కాజా గ్రామంలో మంగళవారం ఐక్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్లు బిగించవద్దు – విద్యుత్ అదనపు భారం వేయొద్దు, సర్దుబాటు చార్జీల పేరుతో పేద ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆరోపించింది. వ్యాపార దుకాణాలకు బిగించిన ఆదాని మీటర్లను వెంటనే తొలగించాలని ఐక్య ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘంరైతు అధ్యక్షులు శీలం నారాయణరావు, జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కోదాటి నారాయణరావు, సిపిఐ కాజా గ్రామ కార్యదర్శి నందం వెంకటేశ్వరరావు కొడాలి కరుణాకర్ రావు మురహర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను సత్కరించిన సర్పంచ్ విజయలక్ష్మి



**పమిడిముక్కల జులై 29 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐనపూరు గ్రామ సచివాలయంలో పనిచేస్తూ బదిలీ అయిన వివిధ శాఖల సిబ్బందిని గ్రామ సర్పంచ్ కొండా విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. గత ఐదు సంవత్సరాలుగా తమ గ్రామంలో వివిధ శాఖలలో పనిచేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారని ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన ఉద్యోగులు అక్కడ కూడా తమ విధి నిర్వహణను సక్రమంగా చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అప్పిరెడ్డి, కొండా బసవరెడ్డి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారుల జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు జులై 29 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని వేరువేరు గ్రామాల్లో జరిగిన చిన్నారుల పుట్టినరోజు వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పామర్రు టౌన్ లోని బొమ్మారెడ్డి సీతారెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన కంభం సుమంత్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి సుమంత్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల పరిధిలోని కొత్త పెద్దమద్దాలి గ్రామంలో శ్రీకాకుళం అనిల్ బాబు కుమార్తె ప్రధమ జన్మదిన వేడుకలలో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే



కుమార్ రాజా తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్, కేదరాశిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## దండు వీరయ్య మాదిగ నేతృత్వంలో సమావేశం

**గన్నవరం, మేజర్ న్యూస్ :** గన్నవరం బీసీ కళ్యాణ మండపంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఎపియం ఆర్.పి.యస్ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దండు వీర య్య మాదిగ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధులుగా గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వ రావు మాట్లాడుతూ మాదిగలు ఏ రాజకీయ పార్టీ లో ఉన్న సరే జాతి కోసం పని చేయ్యాలి అని అప్పుడే మాదిగ జాతి గౌరవం పెరుగు తుంది అన్నారు. మనలో మనకి వంద సమస్యలు ఉన్నప్పటికీ ఎమ్మార్పీఎస్ కోసం అం దరూ కృషి చేయవలసిందిగా కోరారు. మన లక్ష్యం ఒకటే మాదిగల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో ముమ్మరంగా సుపరిపాలనలో తొలి అడుగు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. మంగళవారం చల్లపల్లి, రామానగరం దళితవాడల్లో కార్యక్రమం జరిగింది. టీడీపీ సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ రామానగరంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి చేసేందుకు, పేదరిక నిర్మూలనకు, ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారని గోవర్ధన్ అన్నారు. తొలుత భారత మాజీ ప్రధాని బాబూ జగజ్జీవన్రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లపల్లి దళితవాడలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, క్లస్టర్ ఇన్ఛార్జిలు మోర్ల శివ, మల్లంపల్లి శివరామకృష్ణ, నేతలు మాచవరపు ఆదినారాయణ, గొరిపర్తి సుబ్బారావు, రావి చిట్టి, కొడాలి మురళి, మోర్ల ప్రసాద్, తాతా ప్రదీప్, మేడికొండ విజయ్, రవిబాబు, ముఖర్జీ, అడుసుమిల్లి మధు, కొక్కిలిగడ్డ నవీన్, కోట సత్యనారాయణ, షేక్ సిలార్, బి.కనకదుర్గ, నజరానా, రాజేంద్ర, దేవిడ్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 24 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను ఆరవ అడిషనల్ జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 24 మందిలో 11 మందికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున రూ.1,65,000ల, మిగిలిన 13మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున రూ.1,30,000ల మొత్తం 24 మందికి రూ.2,95,000/- జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని సీపీ రాజశేఖరబాబు తెలియజేశారు.

## మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం



**మొవ్వ మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం చేస్తాయని కూచిపూడి ఎస్ఐ కే. ఎన్. విశ్వనాథ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పెదసనగల్లు జిల్లా పాఠశాలలో ఉన్నత పాఠశాలలో ఈగల్ క్లబ్ సహకారంతో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విశ్వనాథ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసపడి బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకోవద్దని హితవు పలికారు. పొగాకు ఉత్పత్తులు గంజాయి లాంటి దుర వ్యసనాలకు లోను కావద్దని సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై విశ్వనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి సంజీవరావు, ఏ ఎస్ ఐ టి సురేష్ కుమార్ ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) తెలిపారు. ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో 2వ, 3వ బూత్ లలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్నా కూటమి నేతలు కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం టీడీపీ నాయకులు చిన్నా మాట్లాడుతూ సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక పింఛన్లు పెంపుదల, తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ పంపిణీ చేపట్టామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15న ప్రారంభమవుతుందన్నారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, టీడీపీ నాయకులు అట్లూరి అప్పారావు, వార్డు సభ్యులు తోడేటి సుధీర్, మత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులపై గ్రామీణ యువతకు శిక్షణ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** నాణ్యమైన వరి విత్తన ఉత్పత్తి తో అధిక దిగుబడును సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి మంగళవారం పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణములో వరిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి పై 2 వ రోజు కేవికే లో గ్రామీణ యువతకు శిక్షణ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వరి విత్తన ఉత్పత్తి భాగంలో పురుగు, తెగుళ్ళను ఎలా నివారించుకోవాలో, ఎలుకల యాజమాన్యం గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువత పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలూ మార్గదర్శులుగా ముందుకు రండి...





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అడుగులు వేస్తూ స్వర్ణాంధ్ర సాకారం దిశగా ప్రవేశపెట్టిన పీ4 లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు మార్గదర్శులుగా భాగస్వాములై బంగారు కుటుంబాలకు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. 2025 మే 26 నుండి జూలై 28 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 1148 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలో ఇప్పటికే 1113 దరఖాస్తులు ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించగా మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన గడువుకు ముందే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం (2015-20), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2020-23), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2023-27) కింద ఎంఎస్ఎంఈ రంగానికి అందించే ప్రోత్సాహకాలలో భాగంగా 39 క్లెయిమ్‌లకు రూ. 3 కోట్లు మేర ప్రతిపాదనలను తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. క్లెయిమ్‌లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమాన్ని(పిఎంఇజిపి) జిల్లాలో వేగవంతం చేయాలని నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకుల నుండి ఋణాలను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. పీఎంఈజీపీ ద్వారా ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణ మంజూరు జరిగిన యూనిట్లు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని, పీఎం విశ్వకర్మ దరఖాస్తులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను పొత్సహించేందుకు ఉద్దేశించిన రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మన్స్ (ర్యాంప్) కార్యక్రమంపై అవగాహన కల్పించేలా జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి.సాంబయ్య, ఎల్‌డిఎం కె.ప్రియాంక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ పి.శ్రీనివాసరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎ.వి. శంకర్‌రావు, జిల్లా భూగర్భజల అధికారి ఎన్ నాగమల్లేశ్వరరావు, కమిటీ సభ్యులు డి. నిర్మల, ఎం కిశోర్, డా. ఎం. సుదర్శన్ ఉన్నారు.

## మండలి వెంకట కృష్ణారావు శత జయంతి చిహ్నం ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ, ఆర్తజన బంధువు, దివిసీమ పునర్నిర్మాత, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల చిహ్నం (లోగో)ను ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు మంగళవారం హైదరాబాదులో ఆవిష్కరించారు. ఆగస్టు 4వ తేదీ నుంచి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు ఏడాది పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల చిహ్నం (లోగో) తయారు చేయించారు. ఈ చిహ్నమును హైదరాబాదులో రఘురామ కృష్ణంరాజు చేతులమీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే దివిసీమ ఉప్పెన సహాయక చర్యలు, ప్రపంచ తెలుగు మహాసభలకు ఈ లోగోలో స్థానం కల్పించటం ద్వారా మండలి వెంకట కృష్ణారావు స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం కలిగిందన్నారు. తండ్రి శత జయంతి వేడుకలు చేపట్టిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును రఘురామ కృష్ణంరాజు అభినందించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల జూలై 29 మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మండల పరిధిలోని గురజాడ గ్రామానికి చెందిన మురాల మాధురి కి 20వేల రూపాయలు, మంటాడ గ్రామానికి చెందిన తాడికొండ సాంబశివరావుకు 85,509 రూపాయలు, ఆలా నీలయ్యకు 73,122 రూపాయలు, కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన అబ్దుల్ షబ్బీర్ కు 31,192 రూపాయలు, షేక్ అల్లా బక్షు కు 30, 524 రూపాయల వంతున మంజూరైన చెక్కులను స్వయంగా కుమార్ రాజా అందజేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణుడు శాంతి కళ్యాణం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన వైష్ణవ ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో శ్రావణ శుద్ధ నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీ భూనీళ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి శాంతి కళ్యాణం మహోత్సవం వైభవంగా జరిగింది. పొన్నూరు పట్నానికి చెందిన వేదాంతం మురళీకృష్ణచార్యులు దంపతులు స్వామివారి కళ్యాణం నిర్వహించారు. వేద మంత్రాల నడుమ పండితులు పార్థసారథి, భట్టాచార్యులు, బాలకృష్ణమాచార్యులు దివి నరసింహమూర్తిలు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు లక్ష్మీనారాయణుని కళ్యాణం తిలకించడం ద్వారా జరిగే ఫలితాలను అర్చక స్వాములు సాదరంగా వివరించారు. కార్యక్రమంలో దివి అప్పలాచార్యులు బృందావనం అనంత రామాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదములు వితరణ చేశారు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

### ప్రధాన రహదారి మలుపుల వద్ద

## అడ్డదిడ్డంగా ఫ్లెక్సీలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ లో ప్రధాన రహదారి మలుపుల వద్ద బ్యానర్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. అవనిగడ్డ-నాగాయలంక ప్రధాన రహదారి లో బస్టాండ్ సెంటర్ నుండి మొదలుకొని గ్రామంలో పలికి వెళ్లే దారులు ఇరువైపులా బ్యానర్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలి అంటే ముందుగా పంచాయతీ రెవెన్యూ పోలీస్ వారి అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే ఏర్పాటు కార్యక్రమానికి రెండు రోజులు ముందు ఏర్పాటు చేసుకొని కార్యక్రమం అయిన తర్వాత రెండు రోజులకి తొలగించాలి అవనిగడ్డలో మాత్రం దానికి విరుద్ధముగా ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేసుకొని నెలలు తరబడి ఉంచడంతో అవనిగడ్డ మొత్తం ఫ్లెక్సీలతో అల్లుకుపోయింది. దీనితో పర్యావరణానికి పెద్ద ఎత్తున ముప్పు వాటిల్లుతుంది ప్రధానంగా బార్ అండ్ రెస్టారెంట్ కు వెళ్లే దారి బ్యానర్లు, వ్యాపారస్తుల సామాగ్రితో మూసుకుపోయి టర్నింగ్ తిరిగే చోట ఎదురు వాహనాలు గుద్దుకుని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంపై పంచాయతీ అధికారులు పోలీసు వారు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# సెంట్రల్‌లో అనుమతులు లేకుండా చిట్టీలు నిర్వహిస్తున్న వారికి కౌన్సిలింగ్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు ఇన్ ఛార్జ్ డి.సి.పి. కె.జి.వి.సరిత పర్యవేక్షణలో సెంట్రల్ ఏ.సి.పి. కె.దామోదర్ ఆధ్వర్యంలో సెంట్రల్ డివిజన్ పరిధి అయిన గుణదల, మాచవరం, పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలలో అనధికారంగా చిట్టీలను న్రివహిస్తున్న వారిని పిలిపించి మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కై హోటల్‌లో కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంగా ఏ.సి.పి. మాట్లాడుతూ అనుమతి లేని ప్రైవేటు చిట్స్ ను కొనసాగిస్తే జరిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా అనుమతి లేని చిట్టిలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అటువంటి చిట్టిలు నిర్వహించాకుడదని, అటువంటి అనధికారికంగా చిట్టీలను నిర్వహించే వ్యక్తులు ఎవరైనా ఉంటె సమాచారం తెలియపరచాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఏ.సి.పి. కె.దామోదర్‌తో పాటు పటమట ఇన్స్పెక్టర్ పవన్ కిషోర్, మాచవరం ఇన్స్పెక్టర్ సి. హెచ్‌ప్రకాష్, గుణదల ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాస్, సుమారు 100 మంది అనధికారికంగా చిట్టీలను నిర్వహించే వ్యక్తులు పాల్గొన్నారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి ఎల్ఓసీలు పంపిణీ



**గన్నవరం, జూలై 29, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలోని ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ఓసి లను ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామ మాజీ సర్పంచ్ వణుకురు జోజి అనారోగ్యానికి గురికాగా విజయవాడలోని మణిపాల్ వైద్యశాలలో చికిత్స పొందుతు న్నాడు. గన్నవరం మండలం అజ్జంపూడి గ్రామానికి చెందిన దుడ్ల నాగేశ్వర రావు విజయవాడలోని అను వైద్యశాలలో చికిత్స పొందుతుండగా వీరిద్దరికీ మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు గాను రోగుల కుటుంబ సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ ను సంప్రదించగా సత్వరమే స్పందించిన యార్లగడ్డ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెరొక రూ.2.50 లక్షలు సాయం మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రోగుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లను ఎమ్మెల్యే వెంకట్రావు అందజేశారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలంటూ కరపత్రాలు పంపిణీ



**చల్లపల్లి మేజర్ న్యూస్:** స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలంటూ మండల పరిధిలోని కొత్త మాజేరులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మధు మాట్లాడుతూ ప్రజలకు స్మార్ట్ మీటర్లు వల్ల విద్యుత్ బిల్లులు భారంగా మారాయి అన్నారు. ఆదానికి కోట్లు కూడపెట్టేందుకే స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షం ఉన్న టిడిపి స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేసి నేడు స్మార్ట్ మీటర్లు బిగించడంపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు వ్యతిరేకంగా విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసి, అనంతరం సంతకాల సేకరణ చేశారు. ఆగస్టు 5వ తేదీ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నా ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తలుపుల సుబ్బారావు, వేముల నాగేశ్వరరావు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



## కర్మాగారాలకు మా మద్దతు ఎప్పుడు ఉంటుంది

### శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట, జూలై 29, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కొనకంచి క్రాస్ రోడ్‌లో గల పారామౌంట్ కర్మాగారాన్ని సందర్శించారు.. ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యాలయాల పరంగా వచ్చిన ఇబ్బందులను పరిశీలించి వాటిని మరల పునరావృతం కాకుండా చూసుకుంటామని కంపెనీ యాజమాన్యానికి హామీ ఇచ్చారు. పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ కుమార్ నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. మహాప్రస్థానం వాహనం ద్వారా ఉచిత అంతిమయాత్ర సేవలు, శివానంద ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆహారం, 700 కుటుంబాలకు ప్రత్యక్షంగా ఉపాధి, గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ లు, విపత్కర పరిస్థితులలో నియోజకవర్గానికి సహకారం, పీ4 పథకం ద్వారా 27 కుటుంబాలను దత్తత తీసుకోవడం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి సురేష్ అని ఆయన అన్నారు. ఇటువంటి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిని ఇబ్బంది కలిగించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విషయంపై ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన నిర్మాణ పనులను ప్రారంభించమని ఉన్నత భావాలు కలిగిన సురేష్‌కు తాము ఎప్పుడు భరోసాగా నిలుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు...

# గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షణ బృందం గండ్రాయి గ్రామ పర్యటన



**జగ్గయ్యపేట,జూలై 29, మేజర్ న్యూస్ :** గ్రామీణ. స్వఛ్ఛ.సర్వేక్షన్.2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం గండ్రాయి గ్రామాన్ని జిల్లా బృందం పరిశీలించటమైనది.దీనిలో భాగంగా గండ్రాయి గ్రామంలో ని జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్.,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,అంగన్వాడీ కేంద్రం, గ్రామంలో ని వీధులను పరిశీలనకు విచ్చేసిన బృందం తనిఖీ చేయటమైనది. టాయిలెట్ల వినియోగం,త్రాగునీటి వసతి, గ్రామంలోని అంతర్గత రహదారుల. పరిశుభ్రత, తడిచెత్త, పొడిచెత్త, సేకరణ, ప్లాస్టిక్ వాడకం నిషేధం, నారసంచులను ఉపయోగించటం మొదలగు అంశాలను పరిశీలించటమైనది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలోని ముఖ్య అంశాలపై ప్రభుత్వంలో పనిచేస్తున్న వివిధ అధికారులు, ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచినలు చేస్తూ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించాలని, తద్వారా ఎన్టీఆర్ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రాఘవన్,జిల్లా పంచాయతిరాజ్ రీసోర్స్ కో ఆర్డినేటర్ నాగేశ్వరమ్మ, ఎంపీడీవో జి.నితిన్, అసిస్టెంట్ ఎంపీడీవో పద్మావతి, డి ఎల్ పి ఓ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ అప్పారావు,, సర్పంచ్ లూర్ధుమేరి, డాక్టర్ అనిల్ కుమార్ గ్రామ శెక్రటరీ సంధ్య, సచివాలయ శెక్రటరీ వెంకటనారాయణరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజు, ప్రదానోపాద్యాయులు. రమేష్ బాబు, సైదులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రేపల్లె శేషు కుమారికి నివాళులు అర్పించిన విక్కుర్తి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వరావుపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ రేపల్లె వీర రాఘవయ్య సతీమణి శేషు కుమారి అనారోగ్యంతో ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త విక్కుర్తి శ్రీనివాస్ మంగళవారం వీరరాఘవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శేషు కుమారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేపల్లె వాసు, రేపల్లె నాగ శ్రీనివాసరావు, రేపల్లె బసవ పున్నయ్య, రేపల్లె మల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ లంకమ్మ ప్రసాద్ న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,భూపతి నాంచారయ్య, పులిగడ్డ చంద్ర,బర్మా బుజ్జి, రేపల్లే ఈశ్వరరావు,బర్మా శ్రీనివాసరావు, వి. రాజా, యలవర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేకనూరు డివై దాస్ కాలనీలో సుపరిపాలన ప్రచారం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు డివై దాస్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సందడిగా సాగింది. మంగళవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు.

## బండారు దత్తాత్రేయను కలిసిన ఎమ్మెల్యే

### ఆగస్ట్ 4వ తేదీ హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో జరిగే మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సభకు విచ్చేయనున్న దత్తాత్రేయ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం హైదరాబాదులో హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ, తన తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు ఆగస్టు 4వ తేదీ నుంచి ఏడాది పాటు నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఆగస్ట్ నాలుగో తేదీ హైదరాబాద్ త్యాగరాయ గానసభలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్ నిర్వహణలో ఏర్పాటు చేసిన మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా విచ్చేయటానికి అంగీకారం తెలిపారు. దివిసీమ ఉప్పెన సమయంలో సహాయక చర్యలు, దివిసీమ పునర్నిర్మాణంలో మండలి వెంకట కృష్ణారావు కృషిని, ఆ సమయంలో తాను దివిసీమకు వచ్చి చేసిన సేవలను దత్తాత్రేయ స్మరించుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా తెలుగు భాష అభివృద్ధికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ఈ సందర్భంగా తాను రచించిన "ప్రజల కథే నా ఆత్మ కథ" పుస్తకాన్ని దత్తాత్రేయ బుద్ధప్రసాదుకు బహుకరించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ ఆయనను ఘనంగా సత్కరించారు.

# డ్రోన్ సర్వేలన్స్‌తో కాలువలను పరిశుభ్రపరచండి








**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** డ్రోన్ సర్వేలన్స్ తో కాలువలోని వ్యర్థాలను పరిశుభ్రపరచండి అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం, బి ఆర్ టి ఎస్ రోడ్, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, శివరావు స్ట్రీట్, హెచ్ బి కాలనీ, ప్రియదర్శిని కాలనీ, క్రాంబే రోడ్డు ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బందర్, రైవస్, ఏలూరు, బుడమేరు కాలువలో పేరుకు పోయిన వ్యర్థలను డ్రోన్లతో సర్వేలను చేయించి గుర్రపుడెక్కలతో, వ్యర్థాలతో నిండి ఉన్న చోట పరిశుభ్రపరచి, కాలువలో నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఇంటింటికి వ్యర్థల సేకరణ కచ్చితంగా జరగాలని, వర్షాకాలం దృశ్య నగరంలో దోమల వలన వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు యాంటీ లార్వే ఆపరేషన్లు కచ్చితంగా నిర్వహించాలని అన్నారు. తదుపరి హెచ్ బి కాలనీలో గల అన్న క్యాంటీన్ ను పరిశీలించి, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్న క్యాంటీన్లో నుండి వచ్చే వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలని, తాగునీటి, వాడుకనీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఆహారంలో నాణ్యత సమయపాలన కచ్చితంగా ఉండాలని, నోడల్ ఆఫీసర్లు నిత్యం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగలూరు తాగునీటికై ఎంపిడిఓకు వినతి

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం చంద్రాల శివారు సింగలూరు గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆ గ్రామస్తులు మంగళవారం ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బందారు శ్యామ్ కుమార్ నాయకత్వాన ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ కు వినతి పత్రాన్ని అందించారు. తమ గ్రామంలోని గ్రామ పంచాయితీ మంచినీటి చెరువుకు రక్షణ లేక పశువులు దిగుతున్నాయని చెప్పారు. ఆ చెరువుకు అధికారులు సర్వే చేయించినట్లు పేర్కొన్నారు. ఆ చెరువుకు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గతంలో బోదె నుంచి కాకుండా కొత్తగా తాగునీటిని చెరువుకు వేరే బోదె నుంచి పంచాయితీ వారు అందిస్తున్నారని తెలిపారు. ఈ బోదెలో పొలం నుంచి వచ్చే మురుగు నీరంతా కలుస్తుందన్నారు. ఆ కారణంగా మంచినీరు కలుషితమైన చెరువులోకి చేరుతుందన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకుని తమ గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు. గ్రామస్తుల వినతికి స్పందించిన ఎంపీడీఓ ఇమ్రాన్ 31న సింగలూరు సందర్శించి చెరువును పరిశీలిస్తామని, తదనంతరం చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం వైపు పని చేస్తామని హామీ ఇచ్చారు.



గ్రామస్తులు ఉద్దంతి నాగ మలేశ్వర రావు, మాచర్ల రమణయ్య, తుమ్మలచర్ల లక్ష్మణరావు, బిట్రా అర్జునరావు, కోట పైడేశ్వరరావు, దోనేపూడి ప్రసాద్, ఆకురాతి హనుమంతరావు, నెమలి రాజా, నందం రమణ, మాచర్ల పెద్దిరాజులు, ఆకురాతి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ ధీరజ్ వినీల్

**పమిడిముక్కల జులై 29 మేజర్ న్యూస్ :** పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామంలో గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇందుకు తల్లిదండ్రులు, గ్రామస్తులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.





సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా డిఎస్పి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం డిఎస్పీ ధీరజ్ వినీల్ పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు, ఎస్సై బి.శ్రీను లతో కలిసి గ్రామంలో నిద్రించారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి



**గుడ్లవల్లేరు జులై 28 మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్మించే గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ తెలిపారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ తదితరాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 2761 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అందులో 1101 ఇంటి నిర్మాణాలు పూర్తి అయ్యాయని చెప్పారు. 819 వివిధ దశలలో ఉన్నాయన్నారు. 841 అసలు మొదలు పెట్టలేదన్నారు.వీరందరికీ ప్రభుత్వం అందించే రూ.1,80,000, అదనంగా అందించే ఆర్థిక సాయం ( బీసీ %d% ఎస్సీ వారికి రూ50,000, ఎస్టీ వారికి రూ.75,000 )తో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. ఈ నిధులను ప్రభుత్వం నుంచి ఇంటి నిర్మాణాలు చేసే లబ్దిదారులు పొందేందుకు డిసెంబర్ 31, 2025 ఆఖరి తేదీలోగా ఉన్నతాధికారులు ప్రకటించారని పేర్కొన్నారు. తదుపరి రద్దు ఈ పథకం చేయవచ్చునని హెచ్చరించారు. అదే పథకం నిధులతో నూతన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించే అవకాశం ఉందన్నారు. ఇవే కాకుండా గోడలు, స్లాబ్ నిర్మాణం చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేయని వారు కచ్చితంగా ఆగస్టు 15, 2025 లోపు పూర్తి చెయ్యాలని అన్నారు.సమావేశంలో హౌసింగ్ ఏఈ ఆలపాటి సురేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రైతులే శ్రమదాతలుగా మారిన వేళ...




**పమిడిముక్కల జులై 29 మేజర్ న్యూస్:** మండ లంలోని తాడంకి బాడవ పొలాలు ముంపు బారినపడి నీరు కిందకు పోకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కాలులకు సక్రమంగా సకాలంలో మరమ్మతులు చేయని కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రైతులే స్వయంగా శ్రమ దాతలయ్యారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బాడవ పొలాలు ముంపుకు గురయ్యాయి. వరినాట్లు నీటిలో నానుతూ కుళ్ళి పోతుండటంతో కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కాలువలు పూడు కుపోయి నీరు పోయే మార్గం లేకపోవడంతో రైతులే సమిష్టి గా కదిలి కాలు వ బాగుచేత పనులు చేపట్టారు. ప్రొక్లైన్‌తో పూడిక తొలగించి నీటి ప్రవా హం సవ్యంగా క్రిందకు సాగేలా చేసుకున్నారు. ఎంత కష్టపడినా కొంత మేరకు వరి నాట్లు దెబ్బతిన్నాయని, వ్యయ ప్రయాసలకు ఓర్చి పోయిన చోట్ల తిరిగి నాట్లు వేసుకుంటున్నామని రైతులు తెలిపారు.

## మొవ్వ ఎంపీడీవోఓగా శ్రీనివాసరావు



**మొవ్వ మేజర్ న్యూస్:** మొవ్వ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతులపాటి. శ్రీనివాస రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మొవ్వ ఎంపీడీఓగా పని చేసిన డి.సుభాషిణి నెలరోజులపాటు శిక్షణ నిమిత్తం బాపట్ల శిక్షణా కేంద్రానికి వెళ్లడంతో శ్రీనివాసరావును ఎంపీడీఓ (పూర్తి అదనపు బాధ్యతలు)గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శ్రీనివాసరావు పూర్తి అదనపు బాధ్యతలతో ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999